రైతే దేశానికి బలం
వ్యవసాయమే ప్రగతికి బాటవి

రైతు బలం... దేశం బలం

ఆదిత్య

వ్యవసాయ పత్రిక
(టీ మీడియా అనుబంధం)

తెలుగు రాష్ట్రాల
రైతన్నల కోసం...
రైతన్నం గగింముక

- సంపుటి : 01
- సంచిక : 01
- తేది : 16-08-2026 ఆదివారం
- పేజీలు : 08

వ్యవసాయ సమదాదం | మార్కెట్ సముచాదం | వాతావరణ సమదాదం | రైతు సబ్సిడీలు | పశుసంపద్ధక సమదాదం | మార్కెట్ ధరలు

Published From : Hyderabad, Telangana
www.tmedia.in | info@tmedia.in

రైతు సంక్షేమం | వ్యవసాయం అభివృద్ధి | గ్రామీణ ప్రగతి | ఆహార భద్రత | సమృద్ధ భారత్

Follow Us :

T MEDIA



అతి భారీ వర్షం.. అపార నష్టం!

భారత యాపిల్ రైతుల కన్నీళ్లు

జమ్మూకశ్మీర్‌లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా.. షోపియాన్ జిల్లాలో భారీ వడగళ్ల వాన బీభత్సం సృష్టించింది. వడగళ్ల దెబ్బకు ఆపిల్ తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చేతికొచ్చే సమయంలో పంటకు నష్టం జరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆపిల్ తోటలపై వడగళ్ల బీభత్సం

జమ్మూకశ్మీర్ రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా షోపియాన్‌లో వర్షంతో పాటు పెద్ద ఎత్తున వడగళ్లు పడ్డాయి. దీంతో చెట్లపై ఉన్న ఆపిల్స్ దెబ్బతిని నేలరాలాయి. కొన్ని ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు కూడా విరిగి నేలమట్టమయ్యాయి.

ఆపిల్ జిల్లా షోపియాన్ ప్రత్యేకత

షోపియాన్‌కు ఆపిల్ సాగులో ప్రత్యేక గుర్తింపు ఉంది. అందుకే ఈ ప్రాంతాన్ని 'ఆపిల్ జిల్లా' అని కూడా పిలుస్తుంటారు. ఇక్కడి వాతావరణ పరిస్థితులు ఆపిల్ సాగుకు అనుకూలంగా ఉండటంతో పెద్ద ఎత్తున తోటలు ఉన్నాయి. షోపియాన్‌లో పండే నాణ్యమైన ఆపిల్స్‌కు మంచి డిమాండ్ ఉంటుంది. ఇక్కడి నుంచి పెద్ద మొత్తంలో ఆపిల్స్ ఇతర దేశాలకు కూడా ఎగుమతులు చేస్తుంటారు.

రైతుల ఆవేదన

అయితే తాజా వడగళ్ల వాన రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఎంతో కష్టపడి పెంచిన పంట కళ్లముందే దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట నష్టం ఎంత మేరకు జరిగిందన్న పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమను ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మరింత వర్షాల అవకాశం

మరోవైపు జమ్మూకశ్మీర్‌లో ఆగస్టు 20 వరకు విడతల వారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. పిర్బటిటి కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదమతవంటంతో రైతుల్లో మరింత ఆందోళన పెరిగింది. ముఖ్యంగా ఆపిల్ పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు, వడగళ్లు మరింత నష్టం చేస్తాయేమోనని రైతులు భయపడుతున్నారు.

ప్రీమియం గడువు ముగిసినా విడుదల కాని నిధులు

తెలంగాణ రాష్ట్రంలో ప్రాధాన్యత కలిగిన రైతు బీమా పథకం నిర్వహణపై తీవ్ర సందిగ్ధత నెలకొంది. 2026-27 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (LIC)కి చెల్లించాల్సిన వార్షిక ప్రీమియం గడువు ఆగష్టు 14తో ముగిసినప్పటికీ, నిధులు విడుదల కాకపోవడంతో పథకం అమల్లో ఆటంకాలు ఎదురవుతున్నాయి. 2018 నుంచి అమలవుతున్న ఈ పథకం ద్వారా ఏ కారణంతోనైనా రైతు అకాల మరణం చెందితే, ఆ బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక పరిహారం అందుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 42.16 లక్షల మంది పట్టాదారు రైతులు ఈ బీమా రక్షణ పరిధిలో ఉన్నారు.

రైతు బీమా పథకం

- **ప్రారంభం:** 2018లో ఎల్ఐసీ (LIC) భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.
- పరిహార మొత్తం: రైతు మరణించిన 10 రోజుల్లో నామినీ ఖాతాలో రూ. 5 లక్షలు జమ అవుతాయి.
- **అర్హత వయస్సు:** 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉన్న పట్టాదారు రైతులు.
- **రైతుపై భారం లేదు:** బీమా ప్రీమియం మొత్తాన్ని (వార్షికంగా సుమారు రూ. 1,400 కోట్లు) ప్రభుత్వమే చెల్లిస్తుంది.

నిధుల అలస్యంతో తలెత్తుతున్న సమస్యలు

- **నిలిచిపోతున్న క్లెయిమ్‌లు:** ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడం వల్ల ఎల్ఐసీ ద్వారా బాధితులకు అందాల్సిన క్లెయిమ్ ప్రాసెసింగ్‌లో తీవ్ర ఆలస్యం జరుగుతోంది.
- **రైతు కుటుంబాల్లో తీవ్ర ఆందోళన:** నిరుపేద వ్యవసాయ కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా నిలిచే ఏకైక భరోసా ఈ బీమా కావడం వల్ల, పథకం నిలిచిపోతే తాము తీవ్రంగా నష్టపోతామని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తోంది.
- **క్షేత్రస్థాయి డిమాండ్:** రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే ప్రీమియం బకాయిలను విడుదల చేసి బీమా కవరేజీను ఆటంకం లేకుండా కొనసాగించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

7 రకాల సన్నాలకే బోనస్

వరి సాగులో 7 నిర్దిష్టమైన సన్న రకాలకు ప్రాధాన్యతనిచ్చేలా ప్రభుత్వం ఒక కొత్త బోనస్ విధానాన్ని రూపొందించింది. ఈ నిర్దిష్ట రకాల ఎంపిక, సాగు పద్ధతులు, నమోదు, మార్కెటింగ్ ప్రక్రియలకు సంబంధించిన మార్గదర్శకాలు ఖరారు చేసింది. రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన వెంటనే ఈ చర్యలు అమల్లోకి వస్తాయి. సన్న రకం బియ్యానికి ఉన్న అధిక మార్కెట్ డిమాండ్, కేంద్ర ప్రభుత్వం ఈ రకాలను సేకరించడానికి చూపే ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని, వరి సాగు విధానాలను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబులతో ఒక ఉపసంఘం ఏర్పాటు చేశారు. ఈ కమిటీ క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించింది. 2025లో రాష్ట్రంలో మొత్తం వరి సాగు విస్తీర్ణం 69.89 లక్షల ఎకరాలుగా ఉండగా, అందులో సన్న రకాలు 43.51 లక్షల ఎకరాల్లో (62%), లావు రకాలు 26.38 లక్షల ఎకరాల్లో (38%) సాగు చేసినట్లు నిర్ధారణైంది.

తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశీలన :

గత ఏడాది బోనస్ పథకం కోసం ఎంపిక చేసిన 33 సన్న రకాలు 31.93 లక్షల ఎకరాల్లో సాగయ్యాయి. ముఖ్యంగా వాటిలో కేవలం ఏడు రకాలు మాత్రమే 27.95 లక్షల ఎకరాల్లో (87.51%) సాగు చేసినట్లు అధ్యయనంలో తేలింది. ఈ నిర్దిష్ట రకాలకు అధిక మార్కెట్ డిమాండ్ ఉండటంతో పాటు కేంద్రం కూడా వీటిని సేకరించింది.

ఈ సందర్భంలో తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, హెచ్ఎంటీ సోనా, జైశ్రీరామ్, కేఎన్ఎం 1638, డబ్ల్యూజీఎల్ 44, కేఎన్ఎం 7715 అనే ఏడు నిర్దిష్ట సన్న రకాలను పరిశీలించి, అవి లాభదాయకమని నిర్ధారించింది. ఆ తర్వాత ఈ ప్రాధాన్యత కలిగిన సన్న రకాల సాగును ప్రోత్సహించేందుకు మంత్రివర్గ ఉపసంఘం అమలు వ్యూహం, ఆహారోపాధి ప్రణాళిక, పర్యవేక్షణ విధానాన్ని రూపొందించింది. ఈ ప్రతిపాదనను మంత్రివర్గానికి సమర్పించి ఆమోదం పొందారు.

బోనస్ పథకం అమలు ఇలా :

నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా ఒక రకాన్ని 'సన్న రకం'గా వర్గీకరిస్తారు. అవి ఇలా ఉన్నాయి.

1. గింజ పొడవు 6 మి.మీ కంటే తక్కువ ఉండటం
2. పొడవు, వెడల్పు నిష్పత్తి 2.5 కంటే ఎక్కువగా ఉండటం.
3. గింజ వెడల్పు 2 మి.మీ మించకుండా ఉండటం.